**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/130/2018. తేది:21-08-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని గృహవిజ్ఞాన కళాశాలలో ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 17 వరకు బేకరి ఉత్పత్తుల తయారిపై సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తోంది. సైఫాబాద్‌లోని పుడ్స్ అండ్ న్యూట్రిషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణలో పాల్గొనదలచిన వారు పదవతరగతి పాసై ఉండాలని, స్వయంగా బేకరిఉత్పత్తుల తయారిలో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకోవాలనుకొనే వారికి ప్రాధాన్యత ఇస్తామని గృహవిజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డా॥విజయ లక్ష్మి తెలిపారు. గృహవిజ్ఞాన కళాశాలలోని పుడ్స్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ఈ శిక్షణ కొనసాగుతుందని వివరించారు. ఈ కోర్సుకు సంబంధించిన ఫీజు, అర్హతలు, ఇతర వివరాల కోసం 040-23244058, నెంబర్‌లో సంప్రదించవచ్చున్నారు. అలాగే certificatecoursechsc@gmail.com లోనూ సంప్రదించ్చని వివరించారు.

పౌరసంబంధాల అధికారి